నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శనివారం 21, ఫిబ్రవరి 2026 పేజీలు:4

## తెలంగాణ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నాగరాజు నాదెండ్ల

2



## సంగారెడ్డి కలెక్టర్‌ను కలిసిన సదాశివపేట కాంగ్రెస్ నూతన కౌన్సిలర్స్ బృందం



(నేటి ఫోకస్‌న్యూస్/భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్)-ఫిబ్రవరి 20:

సంగారెడ్డి పట్టణంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంగారెడ్డి జిల్లా ఐఏఎస్ ప్రావీణ్య గారిని టిజిఐఐసీ చైర్మన్ తూర్పు నిర్మలా జగ్గారెడ్డి గారి నేతృత్వంలో శుక్రవారం రోజున మధ్యాహ్నం 3:30గంటలకు జిల్లా కలెక్టర్‌ని మర్యాద పూర్వకంగా సదాశివపేట పుర పాలక సంఘం కాంగ్రెస్ పార్టీ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిర్రు మరియు కౌన్సిలర్స్ పులిమామిడి మమత, లక్ష్మి ప్రియ, శాజ్జీ భాయ్, వాజీద్, కుతేజ ఫాతిమ, గౌసియా బేగం, కొత్త గొల్ల లావణ్య, పాతదొడ్డి అనిత, గౌరీదేవి, శంకర్ గౌడ్, దుబాయ్ వాజీద్, పట్లూరి రోజా, గోపిప్రియాంక, ఎరుకల నర్సింలు, బేగరి అరుణ్, ఆకుల నిఖిత కౌన్సిలర్స్ అం దరూ కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి ధన్యవాదములు తెలియజేశారు. గెలిచి న కౌన్సిలర్స్ అందరికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గారు నూతన కౌన్సిలర్స్ అందరికి అల్ ది బెస్ట్ చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# పట్టణాభివృద్ధికి కృషి

- ఎన్నికలప్పుడే రాజకీయం
- అవినీతికి పాల్పడకుండా పాలన అందించాలి
- స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 20:



కల్వకుర్తి, ఆమనగల్ పట్టణాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటీ ప్రాంగణంలో శుక్రవారం కల్వకుర్తి మున్సిపాలిటీ నూతన చైర్ పర్సన్‌గా బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పొల్యూషన్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్, ఆర్డీవో జనార్దన్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే రాజకీయం చేస్తానని ఎన్నికల అనంతరం అభివృద్ధి కోసమే పాటుపడతానని, కల్వకుర్తి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీతో పాటు బిజెపి టిఆర్ఎస్ పార్టీల కౌన్సిలర్ అభ్యర్థులను 8 మందిని గెలిపించారని ఎన్నికలు ఏవైనా ప్రజల తీర్పే శిరోధార్యం అని ఎమ్మెల్యే అన్నారు. బిజెపి ప్రజాప్రతినిధులు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తామంటే కేంద్ర ప్రభుత్వం అధికారంలో ఉన్న పార్టీ నాయకులైన నీతో కలిసి వచ్చేందుకు సిద్ధమని ఎమ్మెల్యే అన్నారు. 70కోట్లతో కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరిగిందని రానున్న కాలంలో పట్టణ అభివృద్ధికి మరింతగా కృషి చేస్తానని ఎమ్మెల్యే పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు. మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే

మిగతా 2లో..

## సాంకేతిక వ్యవసాయ ప్రోత్సాహానికి జాతీయ గుర్తింపు

2



## రేగోడ్ కస్తూర్బాలో ఫుడ్ పాయిజన్

- ఫోన్ చేసి విద్యార్థుల పరిస్థితి అడిగి తెలుసుకున్న
- అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ గారు
- 25 మంది విద్యార్థులకు, నలుగురు ఉపాధ్యాయులకు అస్వస్థత

2



# పట్టణాభివృద్ధికి కృషి

(మొదటి పేజీ తరువాయి)



సహకారంతో రాష్ట్రంలోనే కల్వకుర్తి మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని అందుకు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని ఆమె కోరారు. పొల్యూషన్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్, ఆర్డిఓ జనార్దన్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యులు కేవీయన్ రెడ్డి, డి.ఎస్.పి వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ షాన్ వాజ్ ఖాన్, కల్వకుర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్లు హుమ్లి హనుమ నాయక్ , కరుణాకర్ రెడ్డి, పుట్ట రేణుక రాజశేఖర్, కోడెల లలిత గణేష్, చిత్తారి ఎల్లమ్మ శ్రీనివాసులు, కుడుముల అస్మిత చంద్రకాంత్ రెడ్డి, పసుల లలిత, నాజియా బేగం మక్బుల్, చిమ్ముల లలిత శ్రీకాంత్ రెడ్డి, రామరాజు, రాజేష్ కుమార్, బిజెపి కౌన్సిలర్లు బోడ నరసింహ, రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ షేక్ మహమ్మద్, ప్రజా ప్రతినిధులు, కల్వకుర్తి పుర ప్రముఖులు తదితరులు ఉన్నారు.



## విగ్రహాన్ని తొలగించకుండా జంక్షన్ ఏర్పాటు చేయాలి

- ప్రజా సంఘాల నాయకుల డిమాండ్

**భీమదేవరపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 20:**

మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే సమాచారం నేపథ్యంలో శుక్రవారం మండల కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు సంఘాల నాయకులు, యువజన ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించరాదని, విగ్రహాన్ని అలాగే ఉంచి చౌరస్తాగా అభివృద్ధి పరచాలని స్పష్టం చేశారు. విగ్రహాన్ని కదిలించే ప్రయత్నం చేస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని, అవసరమైతే ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా అంబేద్కర్ విగ్రహాన్ని కాపాడుతామని సంఘ నాయకులు ఘాటుగా హెచ్చరించారు. ప్రజల భావోద్వేగాలకు భంగం కలిగించే చర్యలను ప్రభుత్వం, అధికారులు పునరాలోచించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ కూడలి ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకమని, దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకునే ముందు ప్రజాభిప్రాయాన్ని గౌరవించాల్సిందేనని సమావేశంలో స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అంబేద్కర్ మండల శాఖ కన్వీనర్ బెల్లంపల్లి రాజు, ప్రేమ్ రాజ్, కవ్వ లక్ష్మారెడ్డి, డ్యాగల సారయ్య తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు.

## రేగోడ్ మండల కస్తూర్బాలో ఫుడ్ పాయిజన్



**రేగోడ్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 20:**

రేగోడ్ మండలం కస్తూరిబ పాఠశాలలో శుక్రవారం నాడు ఫుడ్ పాయిజన్ జరిగి 25 మంది విద్యార్థులకు వాంతులు, వీరేచనలతో అస్వస్థతతో ఇబ్బంది పడ్డారు. నిన్న మధ్యాహ్నం భోజనం చేసిన 04 ఉపాధ్యాయులకు కూడా అస్వస్థతకు గురయ్యారు. ఈ సందర్భంగా అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్  గారు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ ను,ప్రిన్సిపాల్ ను ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ లను కోరారు.క్రాంతి కిరణ్ ఆదేశాలతో మండల బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కస్తూరిబ పాఠశాలకు వెళ్లి ప్రిన్సిపాల్ తో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్ విద్యార్థులకు మంచి వైద్యం అందించాలని, నాణ్యమైన భోజనం అందించాలని కోరారు.వారి వెంట పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్,మాజీ ఎంపిటిసి గొల్ల నర్సింలు,మాజీ సర్పంచ్ నర్సింలు,గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్,మాజీ యూత్ అధ్యక్షులు రాజ్ కమల్, యూత్ ప్రధాన కార్యదర్శి రఘునాథ్, నాయకులు సంగారెడ్డి, గొల్ల కృష్ణ మూర్తి,నర్సింగ్ రావు ఉన్నారు.



## వీరాంజనేయ స్వామి ఆలయానికి ప్రధాన ప్రవేశ ద్వారం ఏర్పాటు

- ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్

**(ఫోకస్‌న్యూస్/బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్)-ఫిబ్రవరి 20:**

హనుమాన్ నగర్‌లోని వీరాంజనేయ స్వామి ఆలయానికి ప్రవేశ ద్వారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్  మాట్లాడుతూ.. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రధాన ఆలయ ప్రవేశ ద్వారానికి అర్చకులచే వేద మంత్రాలతో, పూజల నిర్వహించి  ఏర్పాటు చేయడమైన దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.




## పుర చైర్‌పర్సన్‌ను సన్మానించిన మాజీ కౌన్సిలర్ దంపతులు

**కల్వకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 20:**

కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ గోరెటి శ్రీనివాసులు తన సతీమణితో మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ లను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## తెలంగాణ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నాగరాజు నాదెండ్ల

**హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-ఫిబ్రవరి 20:**

తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరమ్‌లో తెలంగాణ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నాగరాజు నాదెండ్లను నియమించినట్లు సంస్థ ఛైర్పర్సన్ డాక్టర్ వ్యాసభట్ శ్రీవాణి చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు నాదెండ్ల మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తానని, బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు, సామాజిక కార్యకర్తలు ఆయనను ఘనంగా సత్కరించారు.



## సాంకేతిక వ్యవసాయ ప్రోత్సాహానికి జాతీయ గుర్తింపు

**భీమదేవరపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 20:**

ములుకనూర్ సొసైటి అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డికి ప్రతిష్టాత్మక గౌరవం లభించింది. గ్లోబల్ అడ్వైజరీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20, 2026న తాజ్  ల్యాండ్స్ ఎండ్ నిర్వహించిన “వ్యవసాయ ఆవిష్కరణ మహాసభ, పురస్కారాలు– 2026” కార్యక్రమంలో వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలు, సుస్థిర విధానాల ద్వారా మార్పు తీసుకువస్తున్నందుకు ఆయనకు వ్యవసాయ ఆవిష్కరణ పురస్కారం ప్రదానం చేశారు. సాంకేతిక ఆవిష్కరణలు, ఖచ్చిత వ్యవసాయం, డ్రోన్లు, ఐఓటీ సెన్సార్లు, జీపీఎస్ వినియోగం, కృత్రిమ మేధ ఆధారిత వాతావరణ–చీడపీడల అంచనాలు, వ్యవసాయ సాంకేతిక స్టార్టప్‌ల ద్వారా డిజిటల్ పరిష్కారాలు, సేంద్రియ–ప్రకృతి వ్యవసాయం, బిందు మరియు సూక్ష్మ సేద్యం, సమగ్ర చీడపీడల నివారణ పద్ధతులను ప్రోత్సహిస్తున్నందుకు ఈ గౌరవం దక్కినటు తెలిపారు. ఈ సందర్భంగా పార్థ ప్రతీమ్ దాస్, ముఖ్య సలహాదారు, పీజీఐ అసోసియేట్స్ చేతుల మీదుగా ఆయన పురస్కారం అందుకున్నారు.